నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
1 జూన్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




# ఎగ్జిట్ పోల్స్ డిసైడ్ చేస్తాయా..?

నేటి సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెల్లడి కాబోతున్నాయి. వీటి కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఎగ్జిట్ పోల్స్ నకిలీవి కూడా వస్తున్నాయంటున్నారు. ఈసారి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పాలిటిక్స్ ఎంతో కాస్ట్లీ గా నడిచాయి. గెలుపే ధ్యేయంగా పోటీలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు కోట్లకు కోట్లు కుమ్మరించారు. ప్రస్తుతం ఎగ్జిట్ పోల్స్ తరువాత ఓట్ల కౌంటింగ్ కు మూడు రోజులు ఉండటంతో బెట్టింగులు కూడా జోరుగా సాగే అవకాశం ఉంది. అయితే ఒక సెక్షన్ మాత్రం ఇప్పటికే తాము ఎవరికి ఓటు వేసింది చెప్పేసా రా అనే వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఇక నేతలు అంతా నేడు వెలువడ బోతున్న ఎగ్జిట్ పోల్స్ పై దృష్టి పెట్టారు..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న నేతలు
- పెద్ద ఎత్తున బెట్టింగులు జరిగే అవకాశం
- ఎన్నికల్లో కోట్లు కుమ్మరించిన అభ్యర్థులు

ఇక అసలైన పాయింట్ కి వస్తే ఏపీలో ఎపుడూ కాస్ట్ పాలిటిక్స్ తోనే కథ నడిచింది. ఏపీలో ఎన్నడూ లేని విధంగా పోరు సాగింది. ఎవరు ఎవరికి ఓటు వేశారో అంతా గుంభనంగానే సాగింది. ఇది 2024 ఎన్నికలలో కనిపించిన మార్పుగా చెప్పాలి. ఒక సెక్షన్ అయితే బాహాటంగా తాము ఎవరికి ఓటు వేసిందో చెప్పేసింది. అయితే అందులో కూడా సైలెంట్ సెక్షన్ ఒకటి ఉంది. వారు పూర్తిగా మౌన ముద్రలో ఉన్నారు. వారి ఓటు ఎటు వెళ్ళింది అన్నది తెలియదు. ఇక అసలైన పాయింట్ కి వస్తే ఏపీలో ఎపుడూ కాస్ట్ పాలిటిక్స్ తోనే కథ నడిచింది. ఈసారి క్యాష్ పాలిటిక్స్ కూడా ఎంట్రీ ఇచ్చాయి. క్యాష్ అంటే ఎన్నికల్లో పంచే నగదు అని కాదు. సంక్షేమ పథకాలు అన్నదే అసలు విషయం. అవి నేరుగా లబ్దిదారుని ఖాతాలోకి వెళ్ళిన మొత్తాలు. అలా అయిదేళ్ల పాటు ప్రతీ అకౌంట్ లోకి వెళ్ళిన మొత్తాలు చూస్తే లక్షల్లోనే ఉన్నాయి. మరి ఆ క్యాష్ పాలిటిక్స్ ఏపీ ఎన్నికల్లో ఎంత మేరకు ప్రభావం చూపించింది అన్నదే కీలకమైన పాయింట్. అంతే కాదు సంక్షేమం గురించి టీడీపీ వైసీపీ రెండూ జనాలలో ప్రచారం చేశాయి. ఒకరు ఇచ్చిన దాని కంటే మరొకరు ఎక్కువ ఇస్తామని చెబుతూ వచ్చారు. మరి ఈ క్యాష్ పాలిటిక్స్ ఏమైనా క్యాస్ట్ ని పక్కన పెట్టి గెలిచిందా అన్నది కూడా ముఖ్యమైన అంశం. ఇంకో వైపు చూస్తే చాలా నియోజకవర్గాల్లో వందా రెండు వందల తేడాతో ఫలితం నిర్ధారణ అవుతుంది అని అంటున్నారు. అలాంటి సమయంలో పోస్టల్ బ్యాలెట్ వజ్రాయుధం గా మారి ఆ గెలుపోటములను డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా మారుతుంది అని అంటున్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సగటున రెండు వేల నుంచి మూడు వేల దాకా పోస్టల్ ఓట్లు పోల్ అయ్యాయని అంటున్నారు. ఇందులో ఏ పార్టీకి మెజారిటీ ఓట్లు లభిస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం. అలా ఈవీఎంలలో వచ్చిన ఓట్లలో స్వల్ప ఆధిక్యత వచ్చిన అభ్యర్థిని పక్కన పెట్టి మరీ పోస్టల్ మిగతా 3వ పేజీలో




## పోస్టల్ ఓట్ల లెక్కింపుతోనే రచ్చ..!

- కౌంటింగ్ కేంద్రాల వద్దకు ప్రత్యేక పోలీస్ బలగాలు
- అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు
- పోస్టల్ ఓట్ల లెక్కింపులో వివాదం
- న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వైకాపా

3 లో

ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పోస్టల్ బ్యాలెట్ వినియోగించారు. దీంతో ఈ ఓట్లు ఎవరికి వేశారు అనేదానిపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. అయితే కొంతమంది రాజకీయ విశ్లేషకులు మాత్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఓటు వేశారని విశ్లేషిస్తున్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో వైకాపా, కూటమి అభ్యర్థుల మధ్య ఉమ్మడి గుంటూరు జిల్లా లో హెూరా హెూ రు. పోరు మాత్రం సాగింది. ఇందుకు తగ్గట్లే. పల్నాడు జిల్లా పెద్ద ఎత్తున గొడవలు జరిగాయి. ఎన్నికల అనంతరం సుమారు 1500 మందికి పైగా వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈసారి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నుంచి వివాదాలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న ఎన్నికల కమిషన్ పెద్ద ఎత్తున పోలీసు బలగాలని కౌంటింగ్ కేంద్రాల వద్ద కు తరలించినట్లు చెబుతున్నారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## కొత్త ప్రభుత్వానికి సవాలే..!

- అప్పులతో నడపడమా.. ఆదాయం సృష్టించడమా
- రెండూ లేకుంటే కష్టమే?
- జూన్ 9 నుంచి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం పాలన

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జూన్ 9 నుంచి కొత్త ప్రభుత్వం పాలన ప్రారంభం కానుంది. అయితే ఇచ్చిన హామీలు, అభివృద్ధి, ఉద్యోగాల కల్పన వంటి అమలు ఆషామాషీ విషయం కాదు. కనీసం కొత్త ప్రభుత్వం కుదుటుపడాలంటే, పాలన గాడిలో పడాలంటే దాదాపు 2 సంవత్సరాల కాలం పట్టడం ఖాయం. జగన్ అధికారంలోకి వస్తే.. ఇప్పుడున్న దానికి కొనసాగింపు ఉంటుంది. అదే కూటమి అధికారంలోకి వస్తే మాత్రం.. చంద్రబాబుకు కత్తి మీద సామే. రాష్ట్ర సర్కార్ కు 12 లక్షల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును భరించాల్సిన అవసరం కొత్త ప్రభుత్వం పై ఉంది. కూటమి అధికారంలోకి వస్తే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుస్తామని కూడా చెప్పుకొచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంట్లో ఆర్థిక భరోసా, పిల్లల చదువుకు ప్రోత్సాహం, సాగుకు పెట్టుబడి నిధి వంటి భారీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కూటమి మేనిఫెస్టోలో పెట్టింది. ఇవన్నీ అమలు చేయడం కష్టతరం. అసలు సంక్షేమానికి దూరంగా ఉండే చంద్రబాబు.. అధికారంలోకి వచ్చేందుకు తప్పనిసరి అయి పెద్ద ఎత్తున పథకాలు ప్రకటించారు. వీటన్నింటినీ అమలు చేస్తారా? చేయలేరా? లేకుంటే ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది సామాజిక పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. నాలుగు వేలకు పింఛన్ మొత్తాన్ని పెంచుతానని ప్రకటించారు. దివ్యాంగులకు, కిడ్నీ బాధితులకు పింఛన్ మొత్తాన్ని పెంచుతామని కూడా చెప్పుకొచ్చారు. వాటిని అమలు చేయాలంటే కష్టతరంతో కూడుకున్న పని. మరోవైపు అభివృద్ధి చేపట్టాల్సి ఉంది. అమరావతి మిగతా 3వ పేజీలో




## తినబోతూ రుచు లెందుకు..!

- ఫలితాల వెల్లడికి ఇంకో 3 రోజులే
- నరాలు తెగే ఉత్కంఠ
- ప్రధాన పార్టీల మేనిఫెస్టోలను జనం నమ్మారా?

పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన ఘర్షణ లు పెద్ద ఎత్తున దుమారం రేపాయి. గొడవల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న అనేకమంది నేతలు న్యాయస్థానాలకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారు.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాజకీయం ఈసారి రసవత్తరంగా మారింది. గెలుపు ఓటములపై ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. ఇలా ఉండగా ప్రధాన పార్టీలు ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోలను ఓటర్లు ఎంతవరకు నమ్మారు అనేదే ప్రశ్నగా మారింది. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార సరళి విభిన్నంగా సాగింది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అవును.. పోలింగ్ రోజు జరిగిన ఘర్షణల్లో వందల సంఖ్యలో కేసులు నమోదైన పరిస్థితి. ఇందులో నేతలు హైకోర్టుకు వెళ్లి, లక్షలు ఖర్చుపెట్టుకుని, బెయిల్స్ తెచ్చుకున్నారు, బయటకు వచ్చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా రాజకీయం ఈసారి ఎన్నికల వేళ అత్యంత రసవత్తరంగా మారిపోయింది. ఇందులో పలు ప్రచార కార్యక్రమాలు సరికొత్త రికార్డులు సృష్టించాయని అంటున్నారు. ప్రచార కార్యక్రమాల సంగతి అలా ఉంటే... ఇక ప్రధాన పార్టీలు ఇచ్చిన మేనిఫెస్టోలను ప్రజలు ఏ మేరకు నమ్ముతారు అనేది అత్యంత కీలకంగా మారిండి. ఈ క్రమంలోనే మే 13న మిగతా 3వ పేజీలో

# BSF లో పోలీసు ఉద్యోగాలు



బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) వివిధ విభాగాలలో పోలీస్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ తదితర ఉద్యోగాలను వివిధ విభాగాలలో భర్తీ చేస్తారు. మొత్తం 144 ఖాళీలను ప్రకటించారు. ముఖ్యమైన తేదీలు, పరీక్షల విధానం, అర్హత మరియు ఇతర వివరాలకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకుదాం..

**BSF రిక్రూట్ మెంట్ 2024- ముఖ్యాంశాలు**

- మొత్తం ఖాళీలు - 144
- దరఖాస్తు సమోదు తేదీలు-19 మే నుండి 17 జూన్ 2024 వరకు

**ఎంపిక ప్రక్రియ**

రాత పరీక్ష, ఫిజికల్ ఎగ్జామ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ మరియు మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం**

ఆసక్తిగల మరియు అర్హత ఉన్న అభ్యర్థులందరూ BSF అధికారిక పోర్టల్ ద్వారా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ 2024 కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు రుసుము**

అభ్యర్థులు గ్రూప్ బి పోస్టులకు రూ.200/- మరియు గ్రూప్-సి పోస్టులకు రూ.100/- పరీక్ష ఫీజుగా చెల్లించాలి.

**ముఖ్యమైన తేదీలు**

- నోటిఫికేషన్ విడుదల తేదీ: 19 మే 2024
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రారంభం: 19 మే 2024
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ: 17 జూన్ 2024
- ఫీజు చెల్లింపుకు చివరి తేదీ: 17 జూన్ 2024

**అర్హత ప్రమాణాలు**

**BSF ఇన్స్పెక్టర్ లైబ్రేరియన్**

గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుండి లైబ్రరీ సైన్స్ లేదా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండాలి.

**SI స్టాఫ్ నర్సు**

జనరల్ నర్సింగ్‌లో 10+2 లేదా సమానమైన డిగ్రీ/డిప్లొమా మరియు సెంట్రల్ లేదా స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో జనరల్ నర్సుగా సమోదు

**ASI ల్యాబ్ టెక్నీషియన్**

సైన్స్‌తో 10+2 లేదా గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుండి సమాన అర్హత కలిగి ఉండాలి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుండి మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీలో డిప్లొమా కలిగి ఉండాలి.

**ASI ఫిజియోథెరపిస్ట్**

గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుండి సమానమైనది. సైన్స్‌తో 10+2 అర్హతతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపు పొందిన సంస్థ నుండి ఫిజియోథెరపీలో డిగ్రీ లేదా డిప్లొమా (కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రిలో లేదా ఆసుపత్రిలో లేదా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థలో 06 నెలల అనుభవం కలిగి ఉండాలి).

**SI వెహికల్ మెకానిక్**

ప్రభుత్వం గుర్తించిన ఇన్‌స్టిట్యూట్ నుండి ఆటో మొబైల్ ఇంజనీరింగ్ లేదా మెకానికల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా/డిగ్రీ కలిగి ఉండాలి.

**కానిస్టేబుల్ టెక్నికల్**

గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుండి మెట్రిక్యులేషన్ లేదా 10వ తరగతి ఉత్తీర్ణత మరియు సంబంధిత ట్రేడ్‌లో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సర్టిఫికెట్, లేదా ప్రముఖ సంస్థ నుండి సంబంధిత ట్రేడ్‌లో మూడేళ్ల పని అనుభవం.

**హెడ్ కానిస్టేబుల్ (వెటర్నరీ)**

ఏదైనా గుర్తింపు పొందిన సంస్థ నుండి వెటర్నరీ స్టాక్ అసిస్టెంట్‌లో కనీసం ఒక సంవత్సరం కోర్సును కలిగి ఉండాలి మరియు కనీసం ఒక సంవత్సరం పోస్ట్ క్వాలిఫికేషన్ అనుభవం కలిగి ఉండాలి.

**కానిస్టేబుల్ కెన్నెల్‌మన్**

గవర్నమెంట్ వెటర్నరీ హాస్పిటల్ లేదా డిస్పెన్సరీ లేదా వెటర్నరీ కాలేజీ లేదా గవర్నమెంట్ యానిమల్స్ ఫామ్ నందు జంతువులను హ్యాండిల్ చేయడంలో రెండేళ్ల అనుభవం ఉండాలి.

- అన్ని పోస్టులకు నిర్ణీత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. వివరాలకు www.rectt.bsf.gov.in వెబ్‌సైట్ చూడండి.

**ఎంపిక ప్రక్రియ**

ఎంపిక ప్రక్రియలో, అభ్యర్థులు వివిధ దశల్లో రాత పరీక్ష, శారీరక పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్ మరియు మెడికల్ ఎగ్జామినేషన్‌లో పాల్గొనవలసి ఉంటుంది.

**ఇన్‌స్పెక్టర్ లైబ్రేరియన్ పోస్టుల పరీక్షా విధానం**

పార్ట్ ఎ లో సాధారణ జ్ఞానం, కంప్యూటర్ యొక్క ప్రాథమిక జ్ఞానాలకు ఒక్కో విభాగానికి 70 మార్కులు పార్ట్ బి లో లైబ్రరీ & ఇన్ఫర్మేషన్ సైన్స్ కు 80మార్కులు మొత్తం 150 ప్రశ్నలు 150 మార్కులకు ఉంటాయి.

**స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల పరీక్షా విధానం**

పార్ట్ ఎ లో జనరల్ నాలెడ్జ్, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ , పార్ట్ బి లో హ్యూమన్ అనాటమీ & ఫిజియాలజీ ఒక్కో విభాగానికి 25 మార్కులు, పార్ట్ సి లో సబ్జెక్ట్ సంబంధిత ప్రశ్నలు 50 ఉంటాయి. మొత్తం 100 ప్రశ్నలు 100మార్కులకు ఉంటాయి.

మరిన్ని వివరాలకు www.rectt.bsf.gov.in వెబ్‌సైట్ చూడండి.

**కేటగిరీ వారీగా ఖాళీల వివరాలు**

| పోస్ట్ పేరు | UR | OBC | EWS | SC | ST | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఇన్స్పెక్టర్ లైబ్రేరియన్ | 02 | - | - | - | - | 02 |
| SI స్టాఫ్ నర్సు | 04 | 04 | 03 | 02 | 01 | 14 |
| ASI ల్యాబ్ టెక్ | 12 | 12 | 04 | 06 | 04 | 38 |
| ASI ఫిజియోథెరపిస్ట్ | 19 | 12 | 05 | 07 | 04 | 47 |
| SI వెహికల్ మెకానిక్ | 02 | 01 | - | - | - | 03 |
| కానిస్టేబుల్ టెక్నికల్ | 13 | 08 | 02 | 06 | 07 | 34 |
| హెడ్‌కానిస్టేబుల్ (వెటర్నరీ) | 02 | 01 | 01 | - | - | 04 |
| కానిస్టేబుల్ కెన్నెల్‌మన్ | 02 | - | - | - | - | 02 |

- BSF ఇన్స్పెక్టర్ లైబ్రేరియన్, SI వెహికల్ మెకానిక్, SI స్టాఫ్ నర్సు-30 సంవత్సరాలు
- ASI ల్యాబ్ టెక్నీషియన్ -25 సం.
- ASI ఫిజియోథెరపిస్ట్ - 27 సం.
- హెడ్‌కానిస్టేబుల్ (వెటర్నరీ), కానిస్టేబుల్ టెక్నికల్, కానిస్టేబుల్ కెన్నెల్‌మన్-25 సం.

**కానిస్టేబుల్ టెక్నికల్ పరీక్షా విధానం**

| భాగం | సబ్జెక్టులు | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|
| పార్ట్ ఎ | సంఖ్యా సామర్థ్యం | 25 | 25 |
| పార్ట్ బి | రీజనింగ్ | 25 | 25 |
| పార్ట్ సి | సాధారణ అవగాహన | 25 | 25 |
| పార్ట్ డి | జనరల్ సైన్స్ | 25 | 25 |
| మొత్తం | | 100 | 100 |

**హెడ్ కానిస్టేబుల్ (వెటర్నరీ), కానిస్టేబుల్ కెన్నెల్‌మన్ పోస్టుల పరీక్షా విధానం**

| భాగం | సబ్జెక్టులు | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|
| పార్ట్ ఎ | భాషా పరీక్ష | 10 | 10 |
| | సాధారణ అవగాహన | 20 | 20 |
| | న్యూమరికల్ ఆప్టిట్యూడ్ | 10 | 10 |
| | సింపుల్ రీజనింగ్ | 10 | 10 |
| పార్ట్ బి | | | |
| వెట్ మెడిసిన్స్ ఉపయోగం | | 20 | 20 |
| వెట్ మెడిసిన్స్‌సాధన ఉపయోగం | | 15 | 15 |
| వ్యాధి, చికిత్స,సాధారణ జ్ఞానం | | | |
| గుర్రాలు,కుక్కలు,ఒంటెల అనాటమీ | | 15 | 15 |
| మొత్తం | | 100 | 100 |

# APPSC Group -1 Prelims General Studies కరెంట్ అఫైర్స్ Previous Paper

(6వ పేజీ తరువాయి....)

**108. ఈ క్రింది వాటిలో సంగీత నాటక అకాడమీ అవార్డులు 2023 పొందిన వ్యక్తులు మరియు వారి రంగానికి సంబంధించి తప్పుగా ఉన్న జంటను గుర్తించండి :**

1. ఎల్‌వి గంగాధరశాస్త్రి - సంగీతం
2. జగదీష్ గంగని - డాన్స్
3. పరీక్షిత్ మహతో - గిరిజన నృత్యం
4. హెలెన్ గిరి - జానపద మరియు సాంప్రదాయ సంగీతం.

**109. స్పేస్-ఎక్స్ రాకెట్ ద్వారా ప్రయోగానికి సిద్ధమౌతున్న భారతదేశపు మొట్టమొదటి గూఢాచారి ఉపగ్రహాన్ని ఎవరు నిర్మించారు?**

1. బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్
2. స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్
3. ధృవ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్
4. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్

**110. 60 ఏళ్ళు నిండిన కార్మికులు, వీధి వ్యాపారులు, జానపద కళాకారులకు పింఛను అందించేందుకు ముఖ్యమంత్రి విశ్వకర్మ పెన్షన్ యోజన అనే ప్రత్యేక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది:**

1. హర్యానా 2. ఉత్తరప్రదేశ్
3. రాజస్థాన్ 4. మధ్యప్రదేశ్

**111. ఇటీవల తమిళనాడు రాష్ట్రం పీచు మిఠాయిలో ఏ క్యాన్సర్ కారక ఏజెంట్ ఉన్నందున దాని అమ్మకాలను నిషేధించింది?**

1. అరిస్టోలోకిక్ ఆమ్లాలు
2. బెంజిడిన్ 3. 1,3-బుటాడియన్
4. రోడమైన్-బి

**112. ఇటీవల ఈ క్రింది వాటిలో అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)లో చేరిన 119వ దేశం ఏది?**

1. లైబీరియా 2. రొమేనియా
3. ఇజ్రాయెల్ 4. మాల్టా

**113. స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇండెక్స్ (SEEI) 2023కి సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. కర్ణాటక SEEI 2023లో మొత్తం 100కి గాను 86.5 స్కోర్‌తో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా నిలిచింది.
2. SEEI 2023లో అచీవర్ కేటగిరిలో అస్సాం మరియు ఉత్తరప్రదేశ్ ఉన్నాయి.
3. SEEI 2023లో ఆంధ్రప్రదేశ్ ఫ్రంట్ రన్నర్ విభాగంలో ఉన్నది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 2. 2 మరియు 3
3. 1 మరియు 3 4. 1,2 మరియు 3

**114. ఇటీవల వార్తల్లో కనిపించిన సంగం: డిజిటల్ ట్విన్ ఈ క్రింది వాటిలో భారతదేశపు ఏ విభాగం యొక్క చొరవ?**

1. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్స్
2. వెస్టరన్ నేవల్ కమాండ్
3. ఈస్టరన్ నేవల్ కమాండ్
4. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ

**115. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. భారత నౌకాదళ నౌకలు చీతా, గుల్దార్ మరియు మగర్ 12 జనవరి, 2024న భారత నౌకాదళం నుండి ఉపసంహరించబడ్డాయి. లక్షద్వీప్‌లో ఉపసంహరణ కార్యక్రమం నిర్వహించబడింది.
2. డిసెంబరు 26, 2023న ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఐఎన్ఎస్ ఇంఫాల్, ప్రాజెక్ట్ 15బి స్టీల్త్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్‌ని భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ
4. పైవేవీ కావు.

**116. ఖేలో ఇండియా పారా గేమ్స్ 2023 పతక పట్టికలో ఈ క్రింది వాటిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?**

1. హర్యానా 2. ఉత్తరప్రదేశ్
3. తమిళనాడు 4. గుజరాత్

**117. సెప్టెంబరు 2023లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ క్రింది ఏ స్థలాల్లో కొత్త వైద్య కళాశాలను ప్రారంభించారు?**

1. ఏలూరు 2. విజయనగరం
3. పులివెందుల
4. మచిలీపట్నం 5. ఆదోని

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

1. 1,2 మరియు 3 2. 2,3 మరియు 5
3. 1,2 మరియు 4 4. పైవన్నీ

**118. ప్రపంచబ్యాంకు యొక్క లాజిస్టిక్స్ పనితీరు సూచిక (ఎల్‌పిఐ) నివేదిక 2023 ప్రకారం 139 దేశాలలో లాజిస్టిక్స్ పనితీరు సూచికలో భారతదేశం యొక్క ర్యాంక్ ఎంత?**

1. 44 2. 24 3. 38 4. 47

**119. ప్రపంచంలోనే మొట్టమొదటి నో-కోడ్ కంప్యూటర్ విజన్ ప్లాట్‌ఫారమ్ అయిన 'ప్రథమ్'ని ప్రారంభించిన కంపెనీని గుర్తించండి :**

1. Assert AI
2. Microsoft Inc.
3. Google
4. Dell Technologies

**120. ఈ క్రింది వాటిలో ఏ అంతరిక్ష సంస్థలు తమ తదుపరి తరం హెచ్3 రాకెట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది?**

1. కెనడియన్ స్పేస్ ఏజెన్సీ (సిఎస్ఏ)
2. ఇరానియన్ స్పేస్ ఏజెన్సీ
3. ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీ (ఐఎస్ఏ)
4. జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (జాక్సా)

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 91)2 | 92)1 | 93)3 | 94)4 | 95)4 |
| 96)4 | 97)3 | 98)4 | 99)4 | 100)3 |
| 101)3 | 102)4 | 103)3 | 104)4 | 105)4 |
| 106)4 | 107)4 | 108)3 | 109)4 | 110)4 |
| 111)4 | 112)4 | 113)4 | 114)2 | 115)2 |
| 116)1 | 117)3 | 118)3 | 119)1 | 120)4 |

# పోస్టల్ ఓట్ల లెక్కింపుతోనే రచ్చ ..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

హెూరాహెూరీగా సాగిన అసెంబ్లీ పార్లమెంటు,,సార్వత్రిక ఎన్నికలకు తగ్గట్లే.. పోలింగ్ రోజున.. పోలింగ్ తర్వాత పల్నాడు జిల్లాలో, గుంటూరు జిల్లా తెనాలిలో చోటు చేసుకున్న పరిణామాల గురించి తెలిసిందే. సాధారణంగా పోలింగ్ వేళ చోటు చేసుకునే హింస ఆ తర్వాతి రోజుకు లేకుండా చేయటం కోసం అధికార యంత్రాగం బలంగా పని చేస్తుంది. అందుకు భిన్నంగా పోలింగ్ తర్వాత కొన్ని ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక పరిణామాల్ని చూసిన వారికి.. ఫలితాల వెల్లడి రోజున. రిజల్ట్ వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఇదిలా ఉంటే.. పోస్టల్ బ్యాలెట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారి విడుదల చేసిన రెండు మెమోలు వివాదాస్పదంగా మారాయి. వీటిని అధికార వైసీపీ తీవ్రంగా తప్పు పడుతోంది. దీనిపై ఇప్పటికే న్యాయపోరాటాన్ని షురూ చేశారు. ఇక్కడే పలు వాదనలు వినిపిస్తున్నాయి. గతంతో పోలిస్తే ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు భారీగా పోల్ కావటంలో ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరించిన తీరే కారణమంటున్నారు. పోస్టల్ బ్యాలెట్లలో తమకు దెబ్బ పడేలా ఉంటాయని చెబుతున్నారు. అయితే.. అందుకు గండి కొట్టేలా న్యాయపరమైన అంశాన్ని తెర మీదకు తీసుకొస్తూ.. పోస్టల్ బ్యాలెట్లలో చేతి రాతతో తమ పేరు.. హెూదా వివరాల్ని పేర్కొనని ఓట్లను చెల్లకుండా చూడాలన్నది వైసీపీ వాదన. అయితే.. ప్రత్యేక పరిస్థితుల్లో ఇప్పటికే ఉన్న మార్గదర్శకాల్ని మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీన్ని వైసీపీ తప్పు పడుతోంది. ఇప్పటికే ఏపీ హైకోర్టు వైసీపీ వాదనల్ని వినటం తెలిసిందే.ఈ అంశంపై ఏపీ హైకోర్టు కౌంటింగ్ ముందు నాటికి క్లారిటీ ఇవ్వకుంటే.. పోస్టల్ ఓట్ల అంశం రచ్చగా మారుతుందని.. అదే జరిగితే.. ఫలితాల వెల్లడి ఆలస్యమవుతుందని చెబుతున్నారు. గతానికి భిన్నంగా ఈసారి కౌంటింగ్ వేళ.. ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకుంటాయని.. అందుకు చెక్ చెప్పేందుకు ఎన్నికల సంఘం ఏం చేయనుంది? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. పోస్టల్ ఓట్లలో అత్యధికం అధికార పార్టీకి వ్యతిరేకంగా పడే అవకాశం ఉందన్న అంచనా వ్యక్తమవుతోంది. ఒకవేళ.. అదే జరిగితే మాత్రం పోస్టల్ ఓట్ల గుర్తింపుపై రచ్చ మొదలు కావటం ఖాయమంటున్నారు. అదే జరిగితే.. హైటెన్షన్ వాతావరణం కౌంటింగ్ వేళ చోటు చేసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

# భవిత కేంద్రాల బలోపేతంకోసం చర్యలు..

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటైన భవితా కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టడం ద్వారా ప్రత్యేక అవసరాలు గల బాలలను గుర్తించాలి అని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో అనుగుణంగా గుంటూరు జిల్లాలో సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు సహిత విద్య విభాగ యంత్రాంగం ప్రస్తుతం సర్వేలో నిమగ్నం అయింది.దానిలో భాగంగా తుళ్ళూరులో ప్రత్యేక అవసరాలు గల బాలలకు ప్రభుత్వం ఉచిత విద్య అవకాశాలతో పాటు శారీరక మానసిక వైకల్యం నుంచి ఉపసమనం కలిగించేందుకు అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేస్తుంది. అయితే క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై సరైన అవగాహన లేదు దీనితో ప్రత్యేక అవసరాలు గల బాలలు ఇంటికే పరిమితం అవుతున్నారు అటువంటి పిల్లలను గుర్తించేందుకు ఈనెల 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జిల్లాలోని 18 మండలాల సహిత విద్యా విభాగం సిబ్బంది, IERPలు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో



గ్రామ సచివాలయంలోని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు అంగన్వాడీల సహకారంతో ఇంటింటికి సర్వే చేస్తున్న తుళ్లూరు మండలం ఇ ఈ ర్ పి లు ఆర్..ఉషారాణి, కే.దేవి ప్రియ పాల్గొన్నారు

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్**

సినీహీరో స్వర్గియ ఘట్టమనేని కృష్ణ జయంతిని పురస్కరించుకొని గుంటూరు కన్యకాపరమేశ్వరి అమ్మవారి గుడి వద్ద శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు గళ్ల మాధవి నివాళ్లర్పించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... సూపర్ స్టార్ కృష్ణ.. ఈ పేరు తెలుగు సినిమా ఉన్నంత కాలం గుర్తుండిపోయే పేరు అని, సూపర్ స్టార్ అనే పదానికి నిలువెత్తు నిదర్శనం కృష్ణ.. ఎందరో మహానుభావులతో పాటు తెలుగు సినిమా స్థాయిని పెంచారు కృష్ణ. తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించిన కృష్ణ గురించి ఎంత చెప్పిన తక్కువే. నటుడిగా, దర్శకుడిగా, నిర్మాత తన ప్రతిభను చాటుకున్నారు కృష్ణ. దాదాపు 350కు పైగా సినిమాల్లో నటించి మెప్పించిన సూపర్ స్టార్ కృష్ణ తెలుగు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.





# ముక్తినాథ్ ఆశ్రమంలోకి వృద్ధులకు ఆహ్వానం

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

మంగళగిరి గుంటూరు ఛానల్ వద్ద ఫిల్టర్ బెడ్ వెనుక ఉన్న ముక్తినాథ్ వృద్ధుల ఆశ్రమంలో నిరుపేద వృద్ధులకు ఉచిత భోజనం తోపాటు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆశ్రమం అధ్యక్షులు ఆవ్వారు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా నడుపుతున్న వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచిత భోజనం, వసతి తోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సేవలు అందిస్తున్నామన్నారు. ఆశ్రమంలో మరికొంత మంది వృద్ధులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఆశ్రమంలో చేరదలచిన వృద్ధులు తమ సమీప బంధువుతో వచ్చి ఆధార్ కార్డు చూపించిన ఎడల ఆశ్రమం నిబంధన ప్రకారం చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఆశ్రమంలో చేరదలుచుకునే వృద్ధులకు 60 సంవత్సరాలు పైబడి వయసు

**ఆశ్రమం అధ్యక్షులు.. అవ్వారు**

ఉండాలన్నారు. ఆశ్రమంలో ఉచిత భోజనము, వైద్యము, వస్త్రాలు, వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నగర పరిసర ప్రాంత వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు దాతలు సహకారంతో నడుపుతున్న వృద్ధుల ఆశ్రమంలో దాతలు తమ పుట్టినరోజులు, పెండ్లి రోజులు తదితర కార్యక్రమాలు జరుపుకొని వృద్ధులకు అన్నదానం, వస్త్ర దానం, ఆశ్రమంకు నిత్యవసర సరుకులు అందించడం వంటి సేవ కార్యక్రమాలు చేసుకోని, ఆశ్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ఆశ్రమంలో చేరదలిచిన వృద్ధులు, సాయం అందించే దాతలు 94920 80127 అనే సెల్ నెంబర్ లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎగ్జిట్ పోల్స్ డిసైడ్ చేసేస్తాయా ?

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు వెల్లువలా మరో పార్టీకి వస్తే అపుడు విజేత కూడా మారిపోతారు. ఈసారి ఎన్నికల్లో ఇదే అతి ముఖ్యమైన పాయింట్ గా ఉంది. మరి ఎగ్జిట్ పోల్స్ సర్వేలు చేసిన వారు కేవలం ఈవీఎంలలో పడిన ఓట్లను లెక్క వేసి ఫలానా వారికి ఇన్ని సీట్లు అని ఇచ్చేస్తున్నారు. కానీ ఆ ఓట్లను కూడా తారు మారు చేసేలా పోస్టల్ ఓట్లు ఉన్న సంగతి అవి ఎవరికి ఎక్కువ పడ్డాయన్నది ఎగ్జిట్ పోల్స్ లో చచ్చినా తేలదు, అది తేలేది ఎగ్జాక్ట్ పోల్ లోనే. దానిని బట్టి చూస్తే కనుక జూన్ 1న విడుదల అయ్యే ఎగ్జిట్ పోల్స్ ని ఎంతవరకూ నమ్మ వచ్చు అన్న కొత్త చర్చ కూడా సాగుతోంది. ఏది ఏమైనా జూన్ 4న వచ్చే ఫలితాలే అసలైన ఫలితాలు అని అంతా అంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ లో కొంత వరకూ జనాల మూడ్ తెలిసే అవకాశం ఉంది కానీ ఎవరికి ఎన్ని సీట్లు ఎవరికి అధికారం అన్నది మాత్రం కన్ ఫర్మ్ కాదు అనే అంటున్నారు. అయితే ఒక బలమైన వేవ్ సైలెంట్ గా వీస్తే మాత్రం అపుడు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాదు కదా ఏ ఓటూ కూడా ఏ పార్టీని రక్షించలేదు అన్న మాట కూడా ఉంది. మరి ఆ సైలెంట్ ఓటింగ్ జరిగినా భారీ విజయాలు ఈసారి కూడా ఏకపక్షంగా ఒకే పార్టీకి దక్కుతాయా అంటే వెయిట్ అండ్ సీ.

# కొత్త ప్రభుత్వానికి సవాలే..!

(మొదటి పేజీ తరువాయి)

రాజధానిని అభివృద్ధి చేయాలి. ఒకవైపు సంపద పెంచుతూనే.. సంక్షేమం, అభివృద్ధికి సమప్రా ధాన్యం ఇవ్వాలి. ఉన్నది 5 సంవత్సరాల గడువు మాత్రమే. కనీసం రాష్ట్ర ఆదాయం పెంచాలంటే రెండేళ్ల సమయం పడుతుంది. ఈ రెండేళ్లలో అప్పులు ఎలా తగ్గించుకుంటారు. కొత్త అప్పులు ఎలా పుట్టించుకుంటారు. రాష్ట్ర ఆదాయాన్ని ఎలా పెంచుతారు. ఇవన్నీ సవాళ్లు కిందే పరిగణించాల్సి ఉంటుంది. జగన్ అధికారంలోకి వస్తే కొత్తగా పథకాలు అమలు చేయాల్సిన పనిలేదు. ఉన్న వాటిని కొనసాగిస్తే చాలు. కానీ టిడిపి కూటమి అధికారంలోకి వస్తే మాత్రం కొత్తగా మార్పు చేసి చూపించాలి. లేకుంటే ప్రజలు విశ్వసించే ఛాన్స్ లేదు.

# తినబోతూ రుచు లెందుకు..!

(మొదటి పేజీ తరువాయి)



సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పలు అవాంఛనీయ సంఘటనలు రాజకీయ వాతావరణ పరిస్థితికి అద్దంపట్టాయని అంటు న్నారు. దీంతో... ఫలితాల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల కమిషన్ పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. అభ్యర్థులకు, ఏజెంట్లకూ పలు హెచ్చరికలు జారీ చేసింది. ఆ సంగతి అలా ఉంటే... ఈ లోపు బెట్టింగులు, పంతాలు, పట్టింపులు పెరిగిపోతున్నాయి. వైఎస్ జగన్ మరోసారి సీఎం అవుతారా.. కూటమిని ప్రజలు ఆదరిస్తారా.. పిఠాపురంలో పవన్ గెలుస్తారా.. మంగళగిరిలో చినబాబు పరిస్థితి ఏమిటి.. ఇలాంటి హాట్ హాట్ ప్రశ్నలన్నింటికీ జూన్ 4న సమాధానం రాబోతుంది. ఈ సందర్భంగా ప్రధానంగా యువతకు పలు సూచనలు చేస్తున్నారు పరిశీలకులు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు కౌంట్ డౌన్ మొదలైంది. మరో ఐదు రోజుల్లో ఫలితాలు రాబోతున్నాయి. జూన్ 4 మధ్యాహ్నం 2 గంటల సమయానికి ఏపీలో ప్రభుత్వ ఏర్పాటుపై ఫుల్ క్లారిటీ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అయితే... ఈ సమయంలో తిట్టుకుని, కొట్టుకుని, కేసులు పెట్టించుకు, ఫలితంగా లైఫ్ ని నాశనం చేసుకుని ఇబ్బందులు పడటం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు పరిశీలకులు. అవును... ఏపీలో పోలింగ్ రోజు జరిగిన ఘర్షణల్లో వందల సంఖ్యలో కేసులు నమోదైన పరిస్థితి. ఇందులో నేతలు హైకోర్టులకు వెళ్లి, లక్షలు ఖర్చుపెట్టుకుని, బెయిల్స్ తెచ్చుకున్నారు, బయటకు వచ్చేశారు. కానీ.. ఆ గొడవల్లో చిక్కుకున్న సామాన్య కార్యకర్తలు మాత్రం జైల్లలోనే మగ్గుతున్న పరిస్థితి. ఫలితాల వస్తున్న వేళ ప్రధానంగా యువత ఎటువంటి ఆగ్రహావేశాలకూ, అత్యుత్సాహాలకూ లోను కాకుండా ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలి. ఎవరు గెలిచినా.. ఎవరు ఓడినా.. కామన్ మ్యాన్ గా ఎవరి లైఫ్ వారిదే. ఐదో తేదీ నుంచి ఎవరి జీవితాలు వాళ్లవే. తాము అభిమానించే నాయకుడు ఓడిపోయాడని అల్లర్లు చేయడం.. గెలిచాడని అత్యుత్సాహం ప్రదర్శించి రచ్చ చేయడం వంటివి చేయడం వల్ల ఈసీ కేసులు బుక్ చేయడం కన్ ఫాం! జీవితంలో ఒకసారి కేసు పడితే... అది లైఫ్ మొత్తం వెంటాడుతుందనే విషయాన్ని సదరు యువత మరిచిపోకూడదు. ప్రధానంగా యువత గమనించాల్సిన విషయం ఏమిటంటే... ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను గెలిచిన పార్టీలు నెరవేర్చని పక్షంలో నిలదీయడానికి తమ శక్తిని ఉపయోగించాలే తప్ప.. తమ నాయకుడు గెలవలేదనే ఆక్రోశంతోనో, ఆగ్రహంతోనో కేసులు పెట్టించుకోవడం వల్ల లైఫ్ లు పోతాయనే విషయం గ్రహించాలని సూచిస్తున్నారు పరిశీలకులు. యువత ఈ సూచనలు పాటించాలని కోరుకుంటున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణయుగం ప్రారంభం కానుంది : గళ్లా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆంధ్రప్రదేశ్ లో జూన్ 4 తరవాత స్వర్ణయుగం ప్రారంభం కానుందని, నారా చంద్రబాబు నాయుడు అను నేను ఒక్క పిలుపుతో ప్రజాపాలన మొదలు కానున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గళ్ల మాధవి ధీమా వ్యక్తం చేసారు.శుక్రవారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం జి.టి రోడ్డులోని హాజరత్ కాలే మస్తాన్ వలి బాబా దర్గాలో గళ్ల మాధవి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బాబాకు ప్రత్యేక చద్దర్ ను సమర్పించి కూటమి అధికారంలోకి వచ్చి ప్రజా రాజధాని అమరావతి త్వరగా పూర్తి అవ్వాలని, ప్రజా జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ప్రార్ధించారు. అనంతరం గుంటూరు బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి గుడిలో జరుగుతున్న విష్ణు సహస్ర నామాలు,లలిత సహస్రనామ పారాయణంలో గుంటూరు ఎంపీ అభ్యర్ధి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న కలిసి గళ్ళ మాధవి పాల్గొని పూజలు నిర్వహించారు. చంద్రబాబు చొరవతో రాజధాని అమరావతిలో టీటీడీ వెంకటేశ్వర స్వామి గుడిని నిర్మిస్తే, జగన్ మోహన్ రెడ్డి తిరుమల ప్రతిష్ఠతను మసకబారే విధంగా ప్రవర్తించరాని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల ఫలితాలు వైసీపీకి దిమ్మ తిరిగే విధముగా చేస్తాయని గళ్ళా మాధవి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు,తెలుగుమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగిసిన లలిత కళాపరిచయ శిక్షణా శిబిరం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక సంపత్ నగర్ రామానామ క్షేత్ర ప్రాంగణంలో శ్రీ సద్గురు కళానిలయం ఆధ్వర్యంలో శుక్రవారం గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి లలిత కళాపరిచయం శిక్షణా శిబిరం ముగింపు సభ జరిగింది. దాదాపు 100మంది విద్యార్ధులు కూచిపూడి నృత్యం, శాస్త్రీయ సంగీతం, భగవద్గీత అభ్యసించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు బసవరాజు జయశంకర్ అధ్యక్షత వహించారు. సభలో అతిథులుగా నాట్యాచార్య డాక్టర్ కాజా వేంకట సుబ్రహ్మణ్యం, రంగస్థల నటుడు,రచయిత, దర్శకుడు నడింపల్లి హనుమంతరావు, రంగస్థల, టి.వి. సినీనటి గుడివాడ లహరి, నాట్యాచారిణి పి.వి. లక్ష్మీతేజస్వీ, రంగస్థల నటుడు, రచయిత బండి రామకృష్ణారావు తదితరులు పాల్గొని విద్యార్ధులకు ఆశీస్సులను అందజేశారు. శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్ధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్ధులు వారు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు.

## నల్లపాడు స్టేషన్ ఎదుట కార్లు దగ్ధం



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు అడవి తక్కెళ్ళపాడు నల్లపాడు స్టేషన్ ఎదుట రోడ్డు పక్కన నిలిపిన కార్లు శుక్రవారం సాయంత్రం అగ్ని ప్రమాదానికి ఆహుతైనాయి. వివిధ కేసుల్లో, రోడ్డు ప్రమాదాల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లను రోడ్డు ప్రక్కన నిలిపారు. ప్రమాదవశాత్తు కార్లు పక్కన ఉన్న వ్యర్థాలకు నిప్పు అంటుకొని... క్రమేణా ఆ మంటలు కార్లకు వ్యాపించాయి. మూడు కార్లతో పాటు లారీ కంటైనర్ అగ్ని ప్రమాదానికి గురైనది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గుంటూరు మలబార్ లో "మైన్" డైమండ్ షో..

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తమ గుంటూరు షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ గుంటూరు షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు గా డా౹౹ శ్రీహర్ష రావూరి మరియు పెద్ది రమణారావు వ్యాపారవేత్త గుంటూరు గారిచే, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ & డైమండ్స్ గుంటూరు షోరూంలో 31 మే నుండి 05 జూన్, 2024 వరకు



ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు తెలియజెసారు.

# పదవి విరమణ చేసిన పోలీసులకు ఘన సత్కారం



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పోలీసు విభాగం లో పనిచేస్తూ పదవి విరమణ చేసిన ఏడుగురు అధికారులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా కుటుంబ సభ్యుల మధ్య గడపాలని అడిషనల్ ఎస్పీ కోరుకుంటూ హృదయ పూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతా యుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం అన్నారు. దాదాపు ఒకొక్కరు 39 నుండి 42 సంవత్సరాల పాటు అంకిత భావంతో అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. పోలీసు డిపార్టుమెంటు నందు పనిచేయడం సవాలు తో కూడుకొన్నదని, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత తో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ... విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, సన్నిహితులుతో పాటు ఆర్ ఐ శ్రీ హరి రెడ్డి, గుంటూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు కరుణాకర్, కరిముల్లా, లక్ష్మణ్, మైలా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు లాలుపురం ఆలయాల్లో హనుమజ్జయంతి వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయాలు హనుమాన్ జయంతి వేడుకలకు ముస్తాబైనాయి. లాలుపురం సీతారామాంజనేయ స్వామి ఆలయం, వీరన్నపాలెం, వెల్లి వెల్లివారిపాలెం ఆంజనేయ స్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకారాలను నిర్వహించనున్నారు. అలాగే స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కనుల విందుగా జరపనున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. "జై హనుమాన్" నామంతో గ్రామం మారుమోగు పోతుంది. ఆలయాలకు రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించారు. వీరన్నపాలెం ఆలయం వద్ద శుక్రవారం రాత్రి చిన్నారుల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది.



# జముడుబాడులో కార్డెన్ అండ్ సెర్చ్





- పత్రాలు లేని 17 వాహనాలు స్వాధీనం
- అల్లర్లకు పాల్పడితే హిస్టరీ షీట్స్ ఓపెన్ చేస్తాం

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తల చర్యలలో భాగంగానే కార్డెన్ సెర్చ్ నిర్వహించామని రూరల్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రమేష్ పర్యవేక్షణలో మండలంలోని జముడుబాడు, జముడుబాడు పాలెంలో తెనాలి పట్టణం, రూరల్ పోలీసులు 50 మంది సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ శుక్రవారం నిర్వహించారు.పత్రాలు లేని 17 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఉదయం నుంచి మొదలైన ఈ తనిఖీలు అనుమానంగా ఉన్న గడ్డివాములను కూడ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రూరల్ సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు చూపించి స్టేషన్ కు వచ్చి వాహనాలు తీసుకోవచ్చని అదేవిధంగా అనుమానితులపై నిరంతర నిఘా ఉందని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.నిబంధనలు ఉల్లగించిన వారిపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేస్తామని అన్నారు.ఈ తనిఖీలలో టూ టౌన్ సిఐ ఏ.సుధాకర్,రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు, కొల్లిపర ఎస్ఐ రవీంద్రరెడ్డి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఫ్లాగ్ మార్చ్ పరమిలీటరీ బలగాలతో భారీ కవాతు ర్యాలీ







పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ పరమిలీటరీ బలగాలతో భారీ కవతు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు అక్కడ నుండి ఐలాండ్ సెంటర్ వరకు పోలీసుల కవాతు నిర్వహించారు. అనంతరం ఐలాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మీటింగ్ లో పల్నాడు జిల్లా ఎస్పి మల్లికా గార్గ్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా జాతీయ స్థాయిలో చెడ్డ పేరు తెచ్చుకుంది. ఒకప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు కు చాలా మంచి పేరు ఉన్నది. కొన్ని రాజకీయ పార్టీల వలన జిల్లాకి చెడ్డ పేరు వచ్చింది అన్నారు. గొడవలు సృష్టించిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తాను ఎస్పీగా వచ్చాక 400 మందిపై రౌడీషీట్ ఓపెన్ చేశామని 1600 మందిపై కేసు నమోదు చేసి 1200 మందిని అరెస్టు చేసామని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉందని జూన్ 5 వరకు ఈ ఆంక్షలు ఇంకా కఠిన తరంగా ఉంటాయని తెలిపారు. రానున్న నాలుగు రోజుల లో కూడా పల్నాడు ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని ఎటువంటి గొడవలకు అల్లర్లకు పోకూడదని అలా వెళ్ళినచో ఎంతటి వారైనా సరే ఉపేక్షించమన్నారు. అందరూ కలిసి జిల్లాకు మంచి పేరు తీసుకువద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణానికి మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్ లీకులు రిపేర్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి మరియు మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఓలేటి శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాములు నాయక్ . ఈ సందర్భంగా కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ త్వరగా లీక్ పనులు పూర్తి చేసి ప్రజలకు మంచినీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. రేపు సాయంత్రం లేదా ఎల్లుండి ఉదయం ఎట్టి పరిస్థితుల్లో పట్టణ ప్రజలకు మంచినీరు అందే విధంగా చూడాలని తెలియజేశారు.

## ఎస్.కె ఆర్ బి ఆర్ కాలేజీలో క్రికెట్ పోటీలు

నరసరావుపేట మేజిన్ న్యూస్

స్థానిక ఎ సి ఎ ఎస్ కె అర్ బి ఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్ర సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల 19 సంవత్సరాల లోపు బాలుర క్రికెట్ పోటీలలో భాగం గా నేటి ప్రారంభ మ్యాచ్లో కృష్ణా జిల్లా జట్టు, ప్రకాశం జిల్లా జట్టు తో తలపడి 206 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందు గా టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన కృష్ణా జిల్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 385 పరుగులు చేశారు.కృష్ణా జిల్లా జట్టు లోని శ్రీ నిశ్చయ్, వరుణ్ సాత్విక్ లు సెంచరీలతో చెలరేగగా ఖాజా మొహియుద్దీన్ తృటిలో సెంచరీ చేజార్చుకుని 99 పరుగుల వద్ద అవుట్ అయ్యారు.ప్రకాశం జిల్లా జట్టు లోని జయంత్ కు మూడు వికెట్లు దక్కాయి.అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ప్రకాశం జిల్లా జట్టు 179పరుగులు మాత్రమే చేసి ఆల్ అవుట్ అయ్యారు.ప్రకాశం జిల్లా జట్టు లోని రిలాస రెడ్డి 40 పరుగులు,యన్. అఖిల్ 39పరుగులు చేయగా కృష్ణా జిల్లా జట్టు లోని బి.గీత్ కు 4 వికెట్లు, వరుణ్ సాత్విక్ కు రెండు వికెట్లు దక్కాయి.ఎన్.సీతాపతిరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పొగాకు కు బానిస కావొద్దు
## నోటి క్యాన్సర్ బారిన పడవద్దు

నరసరావుపేట, మేజర్‌న్యూస్

జూన్ 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భముగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయములో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా డాక్టర్ బి రవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు పాల్గొని పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వాడకం వలన కాన్సర్ మరియు గుండె జబ్బులు వస్తాయని, అలాగే ధూమపానం చేసేవారికి బీసీజీ వాక్సిన్ వేయించేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం డాక్టర్ బి రవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు సమావేశమునకు హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ ప్రారంభించినారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి,డి ఐ ఓ ,డాక్టర్ హనుమకుమార్, ఎఫ్ డి పి నోడల్ అధికారి వారు, డాక్టర్ రాజరాజేశ్వరి,సి డి,యన్ సి డి ప్రోగ్రాం అధికారి వారు,శ్రీ రత్నాకర్, డి యమ్ ఓ యన్.సురేష్,డి.సి.యమ్/సోషల్ వర్కర్, ఆఫీస్ స్టాఫ్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మండలంలో
## రేపటి నుండి 144 సెక్షన్ అమలు



పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

పల్నాడుజిల్లా ఎస్.పి. గారిఆదేశాల మేరకు రేపు అనగా ది.01-06-2024 శనివారం సాయంత్రం 5 గంటల నుండి ది.04-06-2024 వరకు రొంపిచర్ల మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని రొంపిచర్ల పోలీస్ శాఖ వారు తెలిపారు.అన్ని షాపులు మూసివేయడం జరుగుతుందని కావున ప్రజలు తమకు అవసరమైన నిత్యావసర వస్తువులను ముందుగానే సమకూర్చుకోవాలని వారు తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని కావున ప్రతి ఒక్కరు గొడవలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పోలీసుల శాఖ వారికి సహకరించి వివాదాలకు దూరంగా ఉండాలని కోరారు.

# పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించిన ఎస్పీ మలిక గర్గ్







పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా పరిధిలో శుక్రవారం పదవీ విరమణ చేసిన పలువురికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవి విరమణ చేసిన ఎస్సై ఏ. మోహన్ రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ గా మరియు ఏ ఎస్ ఐ బి . ప్రసాద రావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నకరికల్లు , కె. లక్ష్మణ రావు హెడ్ కానిస్టేబుల్ చిలకలూరు పేట రూరల్ వారి కుటుంబ సభ్యులతో కలిపి జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐ.పి.ఎస్., సాలువ కప్పి ఘనముగా సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... వీరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు. వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో తూలతూగలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. మరియు పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి తనను కలవచ్చని భరోసా ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రాఘవేంద్ర , అడిషనల్ ఎస్పీ ఏఆర్ రామ చంద్ర రాజు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామరావు , ఆర్ఐ వెల్ఫేర్ గోపీనాథ్ , ఆంధ్ర ప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ టి.మాణిక్యాల రావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు సర్వేలతో సొంత పార్టీ వాళ్లనే ముంచేస్తున్న జగన్‌రెడ్డి: జీవీ

వినుకొండ, మేజర్‌న్యూస్

వైసీపీ ఓటమి కళ్ల ముందు కనిపిస్తోన్నా తన స్వా ర్థ రాజకీయ ప్రయోజనాల కోసం సొంత పార్టీవాళ్లనే ముఖ్యమంత్రి జగన్ ముంచేస్తున్నారని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు ఎద్దేవా చేశారు.ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం,కూటమి ప్రభంజనం ఖాయమని తెలిసినా అధికారులను ఇంకా భయంలో ఉంచడానికి,పార్టీకి అనుకూలంగా బెట్టింగ్‌లను ప్రోత్సహించడానికే పెయిడ్ సర్వేలతో అందర్నీ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని చురకలు వేశారాయన.ఈ మేరకు జీవి శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఒకవైపు సచివాలయం,



తాడేపల్లి ప్యాలెస్ నుంచి సామాన్లు సర్దుకుంటూనే, మరోవైపు మళ్లీ గెలుస్తున్నామన్న జగన్ మేకపోతు గాంభీర్యాన్ని నమ్మి ఎవరూ మోసపోవద్దని హితవు పలికారాయన. పొరపాటున కూడా ఎవరూ ముఖ్యమంత్రి జగన్ మాటలు నమ్మవద్దని, బెట్టింగ్ వంటి వాటి జోలికి పోయి నష్టపోవద్దని హితవు పలికారు. అదే సమయంలో గిట్టని అధికారుల పట్ల వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు జీవీ ఆంజనేయులు. నిజాయతీగా, ముక్కుసూటిగా వ్యవహరిస్తారు అనుకునే అధికారులపై విపక్షాల మద్దతుదారులనో, మరొకటో కారణాలు చెప్పి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్నుంచీ ఇదే పనిగా పెట్టుకుని కులం, మతాల వారీగా కూడా అధికారులపై తప్పుడు ముద్రలు వేయడానికి వైసీపీ ఏమాత్రం వెనకాడలేదన్నారు జీవీ. ఇటీవల చూస్తే పల్నాడు జిల్లా పూర్వ ఎస్పీ బిందుమాధవ్, గుంటూరు రేంజ్ ఐజీ, ప్రస్తుత ఎస్పీ, మరికొందరు పోలీసు అధికారులపై ఇదే గోబెల్స్ ప్రచారానికి తెర తీశారని, అలాంటివాటిపట్ల ఎన్నికల సంఘం కాస్త అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు జీవీ. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, పెద్ద సజ్జల, పిల్ల సజ్జల పప్పులు ఉడకకపోవడంతోనే ఇలాంటి నీచరాజకీయాలకు దిగుతున్నారని జీవీ ఆంజనేయులు దుయ్యబట్టారు.


## ఈపూర్లో 144 సెక్షన్ అమలు: ఎస్ఐ



ఈపూరు, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో చట్టాన్ని ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ మహా ఫిరోజ్ అన్నారు.ఈ సందర్భంగా 144 సెక్షన్ అమలు అవుతున్న కారణంగా 2,3,4 తారీకుల్లో ముగ్గురు వ్యక్తులు ఒక చోట నిలబడకుండా,ఎవరి యిళ్లలో వారు ఉండాలని అన్నారు.కౌంటింగ్ రోజు అనగా జూన్ 4వ తేదీ 2024న బాణాసంచా కాల్చడానికి గాని, ర్యాలి లకు గాని, కేక్ కటింగ్ లేదా ఊరేగింపు లకు,ఎలాంటి పర్మిషన్ లేదు అని,ఎవరు కూడా రోడ్లమీదకి రాకూడదని,ఎవరి ఇళ్లలో వారు ఉండాలి అన్నారు.అలానే ఎవరు కూడా అల్లర్లకు గొడవలకు పాల్పడకూడదన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో మే ఒకటో తారీకు సాయంత్రం 5:00 నుండి మే ఐదవ తారీఖు ఉదయం వరకు అన్ని రకాల షాపులు మూసి వేయబడతాయి.కావున మీకు కావలసినటువంటి వస్తువులు సరుకులు ముందుగానే తీసుకోవాలి అన్ని రకాల షాపుల యజమానులకు గ్రామములో మీ షాపుల దగ్గర ప్రజల గుంపులుగా వచ్చి దాని వలన గొడవలు జరిగే అవకాశం ఉంది. అందువలన ఇలా చేయడం జరుగుతుందన్నారు.కాబట్టి షాపు యజమానులు ఒకటి సాయంత్రం నుండి ఐదు ఉదయం వరకు మీ షాపులు స్వచ్ఛందంగా మొసవేసి పోలీస్ వారికి సహకరించాలని తెలియజేసారు.

## ఆకుపై చిత్రకారుని ప్రతిభ



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టనానికి చెందిన బొడ్డుచర్ల ప్రసాదు ఆకుపై హనుమాన్ చిత్రాన్ని గీసి ప్రజలను గొప్పగా ఆకట్టుకుంటున్నారు.ఆయన ప్రతి సంవత్సరం ప్రతి పండుగకు ఆయా సాంప్రదాయాల పండగలు దేవతామూర్తుల చిత్రాలు వేయటం ఆనవాయితీ గా వస్తుంది.ఇందులో భాగంగా ఈరోజు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి భక్తులందరూ తమలపాకులతో పూజించుకోవటం మన సంప్రదాయం సంస్కృతంలో తమలపాకు కు పర్యాయపదం నాగవల్లి అంటారు.ఆ క్రొత్త పదమును భక్తులకు తెలియజేయుట లో భాగంగా తమలపాకులతో నాగవల్లి ఆంజనేయస్వామి ఆకులలో సృష్టించి మరల ఆకులతో శరీరం మొత్తం ఆకులతో అద్భుతంగా మైన జరిగింది.ఈ చిత్రాన్ని పలువురు తిలకించి బి ప్రసాద్ ను అభినందించారు.



# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు






వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలో సూపర్ స్టార్ నట శేఖర్ కృష్ణ 81వ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఆ తర్వాత ఆర్టీసీ బస్టాండ్ నందు అల్పాహారం పులిహార పంపిణీ కార్యక్రమం మరియు ఏనుగు పాలెం రోడ్ లో పులిహార పంపిణీ అనేక చోట్ల అభిమానులు సేవా కార్యక్రమాలు చేయడం . కృష్ణ అభిమానులు అందరూ ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని అన్ని అనుమతులతో త్వరలో స్వర్గీయ ఘట్టమనేని కృష్ణ కౌశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని కృష్ణ గారి మీద ఉన్న అభిమానాన్ని చాటుకుంటామని. కృష్ణ అభిమానులు ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి అండగా ఉంటామని కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా పీవీ సురేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తులం శీను. చికెన్ బాబు. షేక్ సుభాని .sk బాండు.రవి శివకుమార్ చిట్టిబాబు టి లక్ష్మీనారాయణ రత్నాకర్ . వీరాంజి టీ నాగలింగాచారి. తిరుమల చారి వెంకట్రావు వందనం మల్లెల పూర్ణ స్టిఫిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుంటి ఆంజనేయస్వామి 44 వ వార్షికోత్సవ వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్

గుంటి ఆంజనేయ స్వామి 44వ వార్షికోత్సవ హనుమాన్ జయంతి ఉత్సవములు 30వ తారీకు నుండి ఒకటవ తారీఖు వరకు 44వ వార్షిక మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ వారు తెలిపారు.శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి అష్టోత్తర శత కలశ అభిషేక స్నాపన తిరుమంజనం ఉదయం 10 నుండి హనుమద్గ యాత్ర మూలమస్త్ర హోమము సాయంత్రం ఐదు గంటలకు నుండి శ్రీ గుంటి ఆంజనేయ స్వామి వారి పట్టామూర్తి సువర్చల సమేత శ్రీ ఆంజనేయ స్వామి వారి ఉత్సవమూర్తులకు విశేష పుష్ప మాలల అలంకారాలతో విద్యుత్ దీప కాంతులతో కనక తప్పెట్ల వాయిద్యాలతో అతి వైభవంగా నగర ఉత్సవము అలా నే ఒకటవ తారీకు శనివారం నాడు ఉదయం 5 గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకము విశేష అర్చనలు విశేష పూజలు 8 గంటల నుండి దీక్ష స్వాములచే సామూహిక హనుమంత్ వ్రత మహోత్స వము అత్యంత వైభవంగా నిర్వహించబ డును మరియు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద వితరణ జరుగునని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. అర్చనాధి కార్యక్రమంలో నిర్వహించువారు. శ్రీమన్ నారాయణ ఆనందాచార్యులు అర్చకులు శ్రీమన్ నారాయణ జయ చంద్ మరియు ఆలయ కమిటీ వారు తెలిపారు మరియు శ్రీ గుంట ఆంజనేయ స్వామి వారి దేవస్థానము దేవాదాయ శాఖ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి తెలియజేసారు.

## ఎన్డీఏ కోటమి గెలుపుకై ప్రత్యేక ప్రార్థనలు





వినుకొండ, మేజర్‌న్యూస్:నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా గెలవాలని మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయులు గారు మరియు వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు గారు వీరిద్దరూ 4 వ తేదీన ఎంపీ ఎమ్మెల్యేగా గెలవాలని బొల్లాపల్లి మండలం లోని రెడ్డిపాలెం గ్రామంలో ఆర్సీఎం చర్చిలో బొల్లాపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు మోకాళ్ళ మీద ప్రార్థన చేయడం జరిగింది.ఈ ప్రార్థనలో పాల్గొన్నవారు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు, పమిడిపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆదాము, రెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఊసి పట్ల వెంకట్రావు, మీసాల యోహాను, సికారామయ్య ,సికా కోటేశ్వరరావు, మన్నెం బుడ్డయ్య ,మాదాసు లాభాను ,ధూపాటి ఎర్రకోటయ్య ,ధూపాటి బాబు ,మీసాల గాబ్రియేలు ,మోజేసు, గుంజరి నాసర బాబు, కటికల చంద్రశేఖర్, రాగిపాటి దావీదు తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటిలో ముగిసిన ఎన్.సి.సి వార్షిక శిక్షణా శిబిరం



పెదకాకాని, మేజర్‌న్యూస్
వాసి రెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో గత పదిరోజులుగా నిర్వహిస్తున్న 10ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరం ఘనమైన వేడుకలతో ముగిసింది. వివిధ విద్యాసంస్థలకు చెందిన 632 మంది క్యాడెట్లు ఈ శిబిరంలో పాల్గొని దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకు న్నారని తొలిసారిగా ఏర్పాటుచేసిన సాహసవిన్యాస పోటీలలో విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తి ప్రసంసనీ యమని బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస సుదర్శన్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం నందు కెడెట్లకు వ్యాయామం, పరుగు, యోగా, కవాతు అయుదాల పైఅవగాహన, ఫైర్ ఫైటింగ్, సి.పి.ఆర్, మ్యాప్ రీడింగ్, త్రివిధ దళాలకు సంభందించిన అంశాలపై శిక్షణను అందించారు. రోప్వే, కొండలు ఎక్కడం వంటి సాహసకృత్యాలతోపాటు వాలిబాల్, ఖోఖో వంటి ఆటలలో పోటీలు నిర్వహించి పురస్కారాలు అందించారు. ముగింపు వేడుకలలో భాగంగా క్యాడెట్లు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ భక్తిగీతాలకు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ఈ శిక్షణాశిబిరంలో నిర్వహించిన పోటీలలో 25 మంది వివిఐటి విద్యార్థులు ప్రతిభ కనబరచి పురస్కారాలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమములో బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వీ.ఎస్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ పట్వాల్, వివిఐటి ఎన్.సి.సి ఆఫీసర్ డా? ఎ. శ్రీవాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో చండీహోమం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్
స్థానిక ఏటుకూరు బైపాస్ రోడ్డులోని శ్రీ సువర్చలా సమేత అభయాంజ నేయస్వామి ఆలయ 22వ వార్షిక బ్రహ్మోత్సవాల సం దర్భంగా శు క్రవారం చండీహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. వేద పండితులు రాజకుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో మూల విరాట్‌కు మాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష పూజలు, అలంకరణ జరిగాయి. చండీహోమం, బాలపూజ, సుందరకాండ అహోరాత్ర హోమం, లక్ష నాగవల్లి దళార్చన, 79 కిలోల లడ్డుకు విశేష పూజలు నిర్వహించారు. పలు రకాల హోమద్రవ్యాలతో హోమపూర్ణాహుతి జరి గింది. హోమకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద విత రణ జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకుల పార్ట్ టైం టీచర్స్ కు హామీ

తాడికొండ, మేజర్‌న్యూస్
ఆంధ్రప్రదేశ్ సంఘీక సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్స్ కు రెన్యువల్ ఇవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు గోచిపాతల నవీన్ కుమార్ ఆధ్వర్యలో గురుకుల సొసైటీ సెక్రటరీ రావిరాల మహేష్(ఐఎఎస్) ను కలవడం జరిగిందని పార్ట్ టైం టీచర్స్ కు ఈ విద్య సంవత్సరం జూన్ 12 తర్వాత రెన్యువల్ ఇస్తానని సెక్రటరీ చెప్పారని నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ కార్యక్రమం లో గురుకుల టీచర్స్ వెస్ట్ గోదావరి నుండి రాంబాబు, రమేష్, చిత్తూరు నుండి మురుగా రెడ్డి, ప్రకాశం నుండి విజయ్ కుమార్, కృష్ణ జిల్లా నుండి నాగేశ్వరావు, బుజంగారావు పాల్గొన్నారని డాక్టర్ బి ఆర్ ఎ జి పి టి అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ తెలియజేసారు.

# జూన్ 5 వరకు 144 సెక్షన్ అమలు

తాడికొండ, మేజర్‌న్యూస్
జూన్ 4న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో జూన్ 5వ తేదీ వరకు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తాడికొండ సిఐ కే ప్రభాకర్ రావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ రావు మాట్లాడారు. రాత్రి ఎనిమిది గంటల నుండి ఆయా గ్రామాలలో వ్యాపార దుకాణాలు మూసివే యాలన్నారు. పోలీసుల గస్తీ నిత్యం ఉంటుందన్నారు మూడు, నాలుగు, ఐదు తేదీలలో పూర్తిగా మద్య నిషేధం ఉంటుందన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో పోలీస్ పికెటు కొనసాగు తుందన్నారు. ఎన్నికల ఫలితాలు సందర్భంగా గ్రామాలలో ర్యాలీలు, ఊరేగిం పులు, కాకర్స్ కాల్చటం నిషేధమన్నారు. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 40 మందిపై బైండవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జూన్ మూడో తేదీ రాత్రికి మండలంలో ఉన్న రౌడీ షీటర్లు అందరూ పోలీస్ స్టేషన్కు హాజరు కావాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకోవద్దని అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరిం



చారు. అడిషనల్ ఎస్పీ జయరామరాజు, డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్ నియోజకవర్గలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు అన్నారు. గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు జరిగిన ఉక్కు పాదంతో అణచివేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమం లో ఎస్ఐలు డి రవీంద్రబాబు, జి అంజయ్య స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వై.యస్. కృష్ణేశ్వరరావు గారి సన్మానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్
స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆల య ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై అక్కి రాజు ఆర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ రం గస్థల సినీ నటుడు, రచయిత, దర్శకుడు వై.యస్. కృష్ణేశ్వ రరావుకు ఘన సత్కారం జరిగిం ది. ఈ సందర్భం గా జరిగిన సభకు రచయిత, నాటకరంగ పరిశోధ కుడు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా అప్పాజోస్యుల విష్ణుభోట్ల ఫౌండేషన్ స్థాపకుడు అప్పాజోస్యుల సత్యనారాయణ, సనాతన ధర్మ ప్రచారకులు యాబ లూరి లోకనాథ శర్మ, సంస్థ అధ్యక్షులు డాక్టర్ అక్కి రాజు సుంద రరామకృష్ణ, ఆలయ కమిటి అధ్యక్షులు సిహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమా మహేశ్వరరా వు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి లంకా సూర్యనారా య ణ, ప్రముఖ



రంగస్థల నటుడు, రచయిత, దర్శకుడు కావూరి సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి పం ద్రప్రగడ శ్రీనివాస్ తదితరులు పాల్గొని వై.యస్. కృష్ణేశ్వరరా వును ఘనంగా సత్కరించారు. సభానం తరం డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణచే భక్తిచింతామణి నాట కంలోని బిల్వమంగళుడు ఏకపాత్రాభినయం చేసి ప్రేక్షకులను ఆకట్టుకు న్నారు. వయోలిన్ పై పాణ్యం దక్షిణామూర్తి సంగీత సహకారం అందించారు.

## శాంతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు

వినుకొండ, మేజర్‌న్యూస్
మండలంలోని విటమరాజు పల్లి గ్రామం వద్దగల సాయి బృందావనం,శాంతి ఆశ్రమ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో హిమాలయ గురుజీ దివ్య ఆశీస్సులతో ఒకటో తారీకు నాడు హను మాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవ ంగా నిర్వహించారు.గురుజీ మాట్లాడుతూ ఉదయం ఆరు గంటల నుండి ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకములు పూజా కార్యక్రమంలో జరుగును ఎనిమిది గంటలకు లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామి వారికి విశేషంగా అర్చన కార్యక్రమం సహస్రనామార్చన కార్యక్రమం జరుగును.



మధ్యాహ్నం 12 గంటలకు పుష్పాభిషేకములు విశేష హారతులు జరుగును.అలానే ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.సాయంత్రం 6 గంటల 30 నిమిషాల నుండి మరసటి రోజు ఉదయం 6:30 వరకు 12 గంటల పాటు హను మాన్ చాలీసా పారాయణం హనుమంత్ బీజాక్షర హోమ కార్యక్రమం జరుగును. ఆదివారం ఉదయం 6:30 గం టలకు మహాపూర్ణాహుతి కార్యక్రమం జరు గును.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆంజనేయస్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని గురుజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు పెంద్యాల వెంకట మోహన్ రావు పెంద్యాల వెంకట పుల్లారావు, కనిగండ్ల కోటేశ్వరరావు,కొప్పు రావూరి సుధాకర్,పికాసి పి సురేష్,జోగిపర్తి స్వామి మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజం కోసం కృషి

పెదకాకాని, మేజర్‌న్యూస్
మే 31 న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భం గా సిబార్ దంత వైద్య కళాశాల వారు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. తౌలుత అధ్యా పకులు మరియు విద్యా ర్థులు కళాశాల డీన్ డాక్టర్ లింగ మనేని కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో



పొగాకు నిర్మూలన అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించి జిల్లా వైద్యాధికారి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పొగాకు రహిత సమాజానికి కృషి చేస్తున్న సిబార్ దంతవైద్యకలశాలను అభినందించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం గుర్తుచేస్తూ పిల్లలు పొగాకు బారిన పడకుండా చూడటం మన అందరి బాధ్యత అని అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయం లో సిబార్ దంత కలశాల వైద్యులు డాక్టర్ పి శ్రీనివాస్, కిరణ్ కుమార్ మరియు లలిత్ ప్రకాష్ చంద్ర, ఆషా మరియు అంగన్వాడీ కార్యకర్తల కు పొగాకు వలన వచ్చు నోటి వ్యాధులపై అవగాహనా సదస్సు నిర్వహించారు.

# సోషల్ మీడియాలో రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వీడియో పెట్టిన వ్యక్తికి రిమాండ్

**-సోషల్ మీడియాలలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు, వీడియోలు పోస్టు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**

**-ఈ నేరాలలో గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాధ్యత**

**- పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్**

పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వ్యక్తి మరొక వ్యక్తిని సోషల్ మీడియాలో అసభ్యకరంగా తిడుతూ, రాజకీయ పార్టీల గురించి ప్రస్తావిస్తూ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడి వీడియో పెట్టినాడని రిపోర్టు ఇవ్వగా దానిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా సదరు విద్వేషకరమైన వీడియోని పెట్టిన విషయమై జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రస్తావిస్తూ వ్యక్తికి రిమాండ్ తీసుకుని జైలుకు పంపడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో రేపు రాబోవు ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు,వీడియోలు పంపిన యెడల గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాధ్యత అని తెలియచేస్తూ, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. అదేవిధంగా సత్తెనపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక రౌడీషీటర్ ఒక రాజకీయ పార్టీ ఆఫీసు వాచ్ మెన్ పై దాడి చేసి చేతులతో కొట్టి పార్టీ ఆఫీసును తగుల పెడతానని బెదిరించిన విషయమై అతనిపై కేసు నమోదు చేసి అతని యొక్క పూర్వ నేరాలను ప్రస్తావిస్తూ రిమాండ్ తీసుకొని అతనిని జైలుకు పంపించడం జరిగినది. ఈ విషయమై నేర చరిత్ర ఉన్న ఏ ఒక్కరైనా అదుపుతప్పి ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై పిడి యాక్ట్ పెట్టడం అవరమైతే జిల్లా బహిష్కరణ కూడా చేస్తామని ఈ



సందర్భంగా ఎస్పీ నేరస్తులను హెచ్చరించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున రేపు అనగా 01.6.2024 తేదీ హనుమాన్ జయంతి సందర్భంగా ఎటువంటి ర్యాలీలు, మైకులకు, సాంస్కృతి కార్యక్రమాలకు పర్మిషన్ లేదని, ప్రజలు గుడిలో మాత్రమే స్వామి వారికి పూజలు నిర్వహించుకోవాలని, దీనిని దృష్టిలో వుంచుకుని ప్రజలందరూ సహకరించాలి అని తెలియచేశారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున రేపు అనగా 01.6.2024 సాయంత్రం 5 గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని వాణిజ్య, వ్యాపార కార్యక్రమాలను (షాపులు) మూసివేయాలని తెలియచేశారు. వ్యాపారులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ప్రజలు కూడా ఎక్కడ గుమికూడరాదని ఏదైనా అత్యవసరమైతేనే బయటికి రావాలని మీకు కావాల్సిన సరుకులను ఇతర వస్తువులను రేపు సాయంత్రం కల్లా తీసుకొని, బయటకు రాకుండా ఇంట్లోనే ఉండి పోలీసు వారికి శాంతి భద్రతల విషయంలో సహకరించాలని తెలియజేశారు.

# ఉద్యోగ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన లక్ష్మి





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో పట్టుదల క్రమశిక్షణతో ఉద్యోగ వృత్తి పట్ల అంకిత భావంతో 30 ఏళ్లుగా గ్రామ పంచాయితీ కార్యదర్శిగా వివిధ చోట్ల పనిచేసి గ్రామీణాభివృద్ధిలో భాగస్వామిగా కడియాల లక్ష్మి సేవలు అభినందనీయని జిల్లా పంచాయితీ శాఖ అధికారి శ్రీదేవి ,డి ఎల్ ఓ వజ్రాల సుజాత. ఎండిఓ ఎస్ .ఆదినారాయణ, రురల్ ఎంపిపి ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి కొనియాడారు. గుంటూరు రురల్ మండలం చల్లవారిపాలెం గ్రామ పంచాయితీ కార్యదర్శి కడియాల లక్ష్మి పదవి విరమణ సందర్భంగా శుక్రవారం రురల్ మండల కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎండిఓ ఎస్.ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా

## లక్ష్మికి ఘనంగా సన్మానం

జరిగింది. అధికారులు సహొద్యోగులు దూశాలు వలు జ్ఞాపికలు పూలమాలతో సత్కరించి ఉద్యోగవిదులలో ఉత్తమ ఉద్యోగినిగా కడియాల లక్ష్మి ఏవిధంగా అనికితభావంతో బాధ్యతాయుతంగా పనిచేసారో కొనియాడుతూ తమ అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.

కష్టకాలంలో మానసికంగా దృడంగా ఎలావుండాలో లక్ష్మి ఎంతో ఆదర్శప్రాయురాలని అధికారులు కొనియాడారు. సాయంత్రం చల్లవారిపాలెం గ్రామంలో సర్పంచ్ అరుదల సాంబశివరావు ఆధ్వర్యంలో చల్లవారి పాలెం గ్రామ పంచాయితి సిబ్బంది ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేసి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డీ కె.శ్రీనివాసరావు, ఎంఇఓ వెంకటేశ్వర్లు,ఎఇ రమేష్, హౌసింగ్ ఎఇ సత్యన్నారాయణ, సూపెర్నెంట్ శోభారాణి,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి,పంచాయితి కార్యదర్సులు రమణయ్య, యమున, ఆంజనేయ ప్రసాద్, మీనాక్షి, జోత్స్న,రాయప్ప, భూషణం, వెంగళాయ పాలెం సర్పంచ్ లలిత, రురల్ మండల ఎంపీటీసీలు కార్యాలయ సిబ్బంది కుటుంబసభ్యులు భర్త రావిపాటి నాగేశ్వరావు, కొడుకు రావిపాటి సాయి కృష్ణ,కోడలు డాక్టర్ రాధిక,కుమార్తె గొల్లపూడి పూజిత,అల్లుడు గొల్లపూడి దిలీప్, మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి సప్లమెంటరీ పరీక్షలు మొదలు

## పరీక్ష కేంద్ర్రాలలో అందుబాటులో ఉన్న వైద్యులు

నరసరావుపేట మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 01. వ తేదీ నుండి 08. తేదీ వరకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5.30 వరకు మొత్తం 10 సెంటర్లలో జిల్లాలో పదోతరగతి కి 941 మంది అభ్యర్ధులు, ఇంటర్ నందు 1279 మంది అభ్యర్ధులు. మొత్తం 2220 మంది అభ్యర్ధులు. మొత్తం పది పరీక్షాకేంద్రాలలో పదోతరగతి వారికీ 4. ఇంటర్ వారు 6 కేంద్రాలలో ఈ పరిక్షలు జరగనున్నాయి, జూన్ 1 నుండి 8వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించబడును. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ తమ అధ్యయన కేంద్రాల్లో హాల్ టికెట్లను తీసుకొని మధ్యాహ్నం 2 గంటలు నుండి 2 గంటల 15 నిమిషాల లోపు పరీక్ష కేంద్రంలోకి రావలసి ఉంటుంది. 2 గంటల 30 నిమిషాల తర్వాత ఏ విద్యార్థిని కూడా అనుమతించడం జరగదు, కావున విద్యార్థులు అందరూ సమయపాలన పాటించవలసిందిగా కోరారు. పరీక్షకు కేటాయించిన చీఫ్ సూపరెంట్లు మరియు డిపార్ట్మెంట్ అధికారులు పరీక్షా కేంద్రంలో అన్ని వసతులు సమకూర్చుకొని విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయుటకు అన్ని ఏర్పాట్లు కల్పించడమైనది. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, వేసవి వడ గాలు దృష్ట్యా విద్యుత్ సరఫరా మరియు త్రాగునీటి వసతి అన్ని రూములకు ఏర్పాటు చెయ్యడమైనది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తల జిల్లా వైద్య అధికారి వారిసహకరంతో పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండేటట్లు చేశారు. ఈ పరీక్ష జరిగే ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 అమల్లో గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ ఉంటుంది. కావున బందోబస్తు నిర్వహించే పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 81వ జయంతి వేడుకలు





నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట మే 31: స్థానిక రెడ్డికాలేజి వెనుక ఉన్న పెద్దచెరువు 9వ లైను లో సెయింట్ ధెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్దులఆశ్రమం లో పల్నాడు జిల్లా & టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అక్కడివృద్దులకు మరియు అభిమానులకు కేక్ పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ మాహీరో కృష్ణ స్వర్గస్తులై సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఆయన మీద అభిమానం మాత్రం మా మనస్సులో చిర స్థాయిగా నిలిచి ఉంటుందన్నారు.

అలాగే ఆయన జ్ఞాపకంగా మన పట్టణంలో కూడ ఒక విగ్రహాన్ని వీలయినంత తొందరగానే ఏర్పాటు చేయాలను కుంటున్నట్లు తెలియజేశారు.

నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణ సీనియర్ అభిమా నులు పి.వెంకటరావు, పద్మాలయవేణు, బి.కొండలరావు, అంజనేయులు, షేక్.నాగూర్, లింగంగుంట్లరాములు, ధామస్, సి.హెచ్. వెంకట్, షేక్.సలాం, డి.నాగేశ్వరరావు, ఫొటోగ్రాఫర్ చిన్ని కృష్ణ,జి.కోటేశ్వరరావు ఆశ్రమనిర్వహాకులు వంకాయలపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# సంయమనం పాటించండి: బ్రహ్మారెడ్డి



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్ధి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా తీర్పు కూటమి వైపే ఉందని, వైసిపి నాయకులు కావాలనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, వాటికి ఎవరు స్పందించవద్దని పల్నాడు ప్రాంత అభివృద్ధి మన నినాదం అని, నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఉండటానికి సహకరించాలని, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంయమనం పాటించాలని ఆయన కోరారు.